

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

గురువారం 12 ఫిబ్రవరి 2026 4 పేజీలు




# ముగిసిన 'పుర పోరు'..





- ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు
- బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం
- స్వల్ప ఘటనలతో ముగిసిన పోలింగ్



**సూర్య ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జరిగిన మున్సిపల్ సాధారణ ఎన్నికలు బుధవారం ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. కొన్ని వార్డుల్లో చిరు చేదురు సంఘటనలు మినహాయిస్తే, మొత్తం పోలింగ్ ప్రక్రియ ఎటువంటి అంతరాయాలు లేకుండా సాగింది. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగగా, చివరి నిమిషం వరకు ఓటర్లు తమ ఓటును నమోదు చేసుకున్నారు. ఆయా మున్సిపాలిటీల్లో మేయర్, చైర్మన్ పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, ఇతర ప్రముఖులు తమ తమ వార్డుల్లో ఓటు వేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల సిబ్బంది అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీలు వేసి, కట్టుదిట్టమైన భద్రత మధ్య వాటిని ప్రత్యేక బస్సుల ద్వారా కౌంటింగ్ కేంద్రాలకు తరలించారు. ఎన్నికల ప్రక్రియను పోలీసులు పర్యవేక్షిస్తూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ నెల 13న ఓట్ల లెక్కింపు జరగనుండగా, పోటీలో ఉన్న అభ్యర్థుల భవితవ్యం ప్రస్తుతం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమై ఉంది. ఫలితాలపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.(వివరాలు లోపలి పేజీల్లో)







## నిజామాబాద్‌లో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్

### - పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్, జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా కొనసాగింది. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో అన్ని చోట్ల పోలింగ్ మంగళవారం ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు చేరుకోవడం ప్రారంభించారు. ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 8.25 శాతం పోలింగ్ నమోదయ్యింది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 6.49 శాతం, ఆర్మూర్ లో 11.05 శాతం, బోధన్‌లో 14.24 శాతం, భీంగల్ లో 9.38 శాతం పోలింగ్ నమోదయ్యింది. ఉదయం 11 గంటల సమయానికి సగటు పోలింగ్ 22.54 శాతం జరుగగా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 18.94 శాతం, ఆర్మూర్ లో 29.60 శాతం, బోధన్ లో 32.35 శాతం, భీంగల్ లో 31.09 శాతం పోలింగ్ నమోదయ్యింది. మధ్యాహ్నం ఒంటి (మిగతా 2లో)



## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మున్సిపాలిటీలలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లు సందర్శించి పరిశీలిం చారు.జిల్లాలో ఉదయం నుంచే ప్రారంభమైన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపాలిటీల పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైందని ,పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించు కుంటున్నారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ,జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.మహిళలు, వృద్ధులు, యువత ఉత్సాహంగా పోలింగ్ లో పాల్గొంటున్నారని వారు పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, ర్యాంపులు, వీల్‌చైర్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించామని , పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ,పారదర్శకంగా కొనసాగుతోందని, పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 .00 గంటల వరకు కొనసాగిందని, అర్హులైన ప్రతి ఓటరు తమ సమీప పోలింగ్ (మిగతా 2లో)





# నిజామాబాద్ లో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్

**(మొదటి పేజీ తరువాయి)**

గంట సమయానికి ఓటింగ్ అనూహ్యంగా పుంజుకుంది. సగటున 39.68 శాతం ఓటింగ్ జరుగగా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 35.49 శాతం, ఆర్మూర్ లో 47.93 శాతం, బోధన్ లో 50.69 శాతం, భీంగల్ లో 51.53 శాతం పోలింగ్ నమోదయ్యింది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి సగటున 48.55 శాతం ఓటింగ్ జరుగగా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 43.18 శాతం, ఆర్మూర్ లో 60.07 శాతం, బోధన్ లో 61.77 శాతం, భీంగల్ లో 63.65 శాతం పోలింగ్ నమోదయ్యింది. కాగా, జిల్లా ఎన్నికల అధికారి, ఇలా త్రిపాఠి నిజామాబాద్ నగరంలోని ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్, అర్సపల్లి పాఠశాల, మాలపల్లిలోని బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలోని రాం మందిర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్, పెర్కిట్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ లు, మెడికల్ క్యాంపు, వీల్ చైర్ ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? అని తనిఖీ చేశారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను కలెక్టర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అబ్జర్వర్ సీహెచ్.సత్యనారాయణ రెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. కలెక్టర్ నేతృత్వంలో నాలుగు మున్సిపాలిటీల పరిధిలోనూ ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. జిల్లాలో మొత్తం 729 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటరు ఐ.డీ కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృత ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయించామని, వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. నిర్ణీత సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. ఈ నెల 13న ఉదయం 8.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాగా, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి సైతం పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలన జరిపారు. ఓటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి, పోలీసు బందోబస్తు మధ్యన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు.

## మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లో తహసిల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు .ఈ సందర్భంగా జిల్లాలోని ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో పోలింగ్ 100 శాతం నమోదు కావాలని ఆకాంక్షించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఆకుల లలిత దంపతులు

**సూర్య మాక్లూర్**



తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే ఆకుల లలితరాఘువేందర్ ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు.బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత రాఘవేందర్ దంపతులు నిజామాబాద్ పట్టణంలోని 19వ డివిజన్ లో ఓటు హక్కును వియోగించుకున్నారు.నిజామాబాద్ మున్సిపాలిటీని అధిక మెజారిటీతో కాంగ్రెస్ కైవసం చేసుకోబోతుందని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.

## అంక్సాపూర్ లో గణేశుడి మొదటి వార్షికోత్సవ కార్యక్రమం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం అంక్సాపూర్ దత్తాశ్రమంలో గణేశుడు విగ్రహం ప్రతిష్టించి ఏడాది పూర్తయిన సందర్భంగా మొదటి వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా యజ్ఞ యాగాలు హోమాలు నిర్వహించి కార్యక్రమాలను గణపతి హోమం నిర్వహించారు. పసుపు గణపతిని ప్రతిష్టించి 21 రకాల పత్రాలతో పూజను ఉండ్రాళ్ళను మోధకాలను నైవేద్యంగా సమర్పించారు. శుభ సమయము చూసుకొని దీపారాధన చేసి గణపతి సోత్రాలు పటిస్తూ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేశుడికి గరిక బిల్వపత్రాలు తులసి మామిడి సమర్పించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఇష్టమైన ఉండ్రాలను నైవేద్యంగా సమర్పించారు. చివరగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించి నైవేద్యం సమర్పించి పూజను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు జగతి మహారాజ్ పురోహితులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే అరెస్ట్ కు నిరసనగా నాగిరెడ్డిపేట్ లో రాస్తారోకో.

**- మాజీ ఎమ్మెల్యే ను వెంటనే విడుదల చేయాలని బీఆర్ ఎస్ నేతల డిమాండ్.**

**సూర్య , నాగిరెడ్డిపేట్**



మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎల్లారెడ్డిలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట బోధన్ - హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణంలో ఎన్నికలు జరుగుతుండగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పోలింగ్ బూత్ లోనికి అనుచరులతో కలిసి వెళ్లడాన్ని నిరసిస్తూ ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి ఎల్లారెడ్డిలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆందోళనను విరమించాలని పోలీసులు కోరినప్పటికీ వారు ఆందోళనను విరమించక పోవడంతో మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ ను పోలీసులు అరెస్టు చేసి నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ కు తరలివచ్చి పోలీస్ స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ను ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. స్థానిక పోలీసులు ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను సముదాయించడంతో తమ ఆందోళనను విరమించుకున్నారు. సాయంత్రం పోలింగ్ సమయం ముగిసిన అనంతరం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ను స్థానిక పోలీసులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జడ్పీటీసి మనోహర్ రెడ్డి, తాడ్వాయి సొసైటీ మాజీ అధ్యక్షుడు కపిల్ రెడ్డి, గోపాల్ పేట్ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్, నాయకులు రాజారెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, వివిధ మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ

**(మొదటి పేజీ తరువాయి)**

కేంద్రానికి చేరుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. బాన్సువాడ లో 19 వార్డులు, 39 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రశాంత వాతావరణం లో పోలింగ్ ప్రక్రియ సజావుగా ప్రశాంతంగా కొనసాగుతున్నదని తెలిపారు. సమస్యాత్మక కేంద్రాలలో గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి, బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ లలో వార్డులు, పోలింగ్ బూతుల వారీగా నిర్దేశిత క్రమ సంఖ్యలో బ్యాలెట్ బాక్స్ లను అమర్చాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా లెక్కింపు ప్రక్రియను జాగ్రత్తగా చేపట్టాలని ఆదేశించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బూత్ నంబర్ 151 లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ బుధవారం రోజున తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హుటాక్కు ఎంతో విలువైనదని దానిని కాపాడుకొని వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా తమ ఓటు వేయాలని ఎన్నికల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన టువంటి ఓటు విలువ చాలా గొప్పదని విలువ తెలిసినాడే ప్రజాస్వామ్యాన్ని ప్రతి పౌరుడు కాపాడవలసిన బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. ఒక ఓటు తోటి ప్రజాస్వామ్యాన్ని మార్చి హక్కు ప్రతి పౌరుని చేతిలో ఉందని ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకొని తమకు అనువైన నాయకుడిని ఎన్నుకునే బాధ్యత ప్రతి పౌరుని పై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో ఓటు హక్కును వృధా కానీయకూడదని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఆయనతోపాటు మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మమ్మదిలియాస్ కాంగ్రెస్ నాయకులు నహీం ఇతర యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ దంపతులు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మరో రెండు రోజుల్లో వెలువడనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఫలితాలలో అత్యధిక మెజారిటీ స్థాయిలో ఇందూరు మున్సిపల్ కార్పొరేషన్ పై భాజపా జెండా ఎగరబోతుందని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఎమ్మెల్యే దంపతులు నగరంలోని హరిచరణ్ మార్వాడి పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లో ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలలోకి వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ఇందూరు-మన మేయర్ నినాదంతో ఈ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ముందుకెళ్లిన భారతీయ జనతా పార్టీ కి నగరంలోని అన్ని డివిజన్ లోని ప్రజలు భాజపాకు మద్దతు తెలిపారని ఆయన అన్నారు. మెజారిటీ స్థాయిలో అన్ని డివిజన్ లలో ప్రజలు కమలం పువ్వు కు ఓటు వేసి పార్టీ తరఫున నిలిచారని ఆయన అన్నారు. అదేవిధంగా బిజెపి పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే గారు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలకు ఎమ్మెల్యే మదన్మోహన్ వెళ్లడంపై బీఆర్ఎస్ ఆగ్రహం

**- వెళ్లడాన్ని నిరసిస్తూ బారస మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్ ఆధ్వర్యం లో బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ఆందోళనతో పట్టణ కేంద్రంలో తీవ్ర ఉద్రిక్తత .?**

**సూర్యఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పోలింగ్ కేంద్రాలలోకి కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్మోహన్ వెళ్లడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన ఆందోళనతో పట్టణంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అధికారుల ఏకపక్ష వైఖరిని నిరసిస్తూ టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే





సురేందర్ అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. పట్టణంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సేవ్ ఎల్లారెడ్డి అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. రాష్ట్ర డీజీపీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఎల్లారెడ్డిలో మీ పోలీసులు లా అండ్ ఆర్డర్ ఎక్కడుంది? నిబంధనలు ఉల్లంఘించి ఎమ్మెల్యే పోలింగ్ కేంద్రాలకు వెళ్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారా? అని సూటిగా ప్రశ్నించారు. అధికారుల తీరు నిష్పక్షపాతంగా లేదని ఆయన మండిపడ్డారు. నిరసనకారులతో రహదారిపై రాకపోకలు నిలిచిపోవడంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఆందోళన విరమించాలని కోరినప్పటికీ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలను, పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరెస్టుల సమయంలో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట జరగడంతో పరిసర ప్రాంతాల్లో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

**- 69.78 శాతం నమోదు - చెదురు ముదురు ఘటనలు**

**సూర్య,భీమ్‌గల్**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా భీంగల్ మున్సిపల్ లో 12 వార్డులకు బుధవారం జరిగిన పోలింగ్ 69.78 శాతం నమోదయింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధుల కోసం వీల్ చైర్ లను ఏర్పాటు చేశారు.

**- బొంబాయి నుండి ఓటు వేసేందుకు**

బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు బొంబాయి, మహారాష్ట్ర, హైదరాబాదు లాంటి దూర ప్రాంతాల నుండి హాజరై ఓటు హక్కును వినియోగించుకున్నారు. విజయ సంగీత అనే దంపతులు బొంబాయి నుండి వచ్చి ఓటును వేశారు. ఏ ఎన్నికలు జరిగినా తాము ముంబాయి నుండి వచ్చి ప్రజాస్వామ్యంలో వజ్రాయుధమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామని వారు తెలిపారు.



**-4వ వార్డులో స్వల్ప ఉద్రిక్తత**

బుధవారం జరిగిన పోలింగ్ లో భాగంగా పట్టణ కేంద్రంలోని బోయి గల్లి లో గల బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాల వద్ద స్వల్ప ఉద్రిక్తత జరిగింది. 4వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓటు వేసేందుకు వచ్చేవారిని కేంద్రం వద్ద గల ఒక ఇంటిలోకి తీసుకెళ్లి డబ్బులు పంచుతున్నారని బీజేపీ అభ్యర్థి నిలదీయగా స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఇరు పార్టీల వారిని చెదరగొట్టారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా ఏసీపీ లు వెంకటేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ ల ఆధ్వర్యంలో సీఐ పొన్నం సత్యనారాయణ గౌడ్, ఎనిమిది మంది ఎస్సై లు, పది మంది ఏ ఎస్సైలు, 110 మంది మెన్, విమెన్ పీసీ లను ఎన్నికల్లో వినియోగించారు. 12 సెంటర్స్ 24 బూత్ లలో నిర్వహించిన ఎన్నికల్లో చిన్న, చిన్న సంఘటనలు మినహాయించి ప్రశాంతంగా ఎన్నికలు ముగిసాయి. సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ బూత్ లో ఉన్న ఓటర్ల కు ఓటు వేసేందుకు అవకాశం ఇచ్చారు. ఓటింగ్ సమయం ముగిసే వరకు 69.78 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. భీంగల్ మున్సిపల్ కు మొదటి సారి 2020 జనవరి లో జరిగిన ఎన్నికల్లో 71.82 శాతం ఓటింగ్ నమోదు చేసుకుంది. మొదటి సారి జరిగిన ఎన్నికల కంటే రెండో సారి ఎన్నికల్లో ఓటింగ్ శాతం స్వల్పంగా తగ్గింది.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన తిప్పాపూర్ సర్పంచ్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో కొంతకాలం నుండి మంచినీటి పైపులైన్లు పగిలిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకొని గ్రామ సర్పంచ్ కుంట లింగారెడ్డి మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన సిబ్బందితో దగ్గరుండి చేయించారు. బుధవారం మంచినీటి పైపులైను మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తాను సర్పంచిగా గెలిచిన నాటి నుండి గ్రామంలో నెలకొన్న సమస్యలను దగ్గరుండి పరిష్కరిస్తున్నట్లు ఆయన వివరించారు. గ్రామ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలికి వివరించినట్లు, ఆయన సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ కుంట లింగారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, పార్టీ నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు

## సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**- సర్పంచ్ అరిగే ధర్మతేజ**

**సూర్య,బీర్కూర్**




గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికగా పార్టీ మారుస్తున్నానని అసత్య ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నాడని బుధవారం గ్రామ సర్పంచ్ ధర్మతేజ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రుద్రూర్ లో ఇటీవల జరిగిన ధర్నా కార్యక్రమానికి పార్టీ పరంగా, కాకుండా మా సామాజిక వ్యక్తిపై దాడి చేయడంతో అదే విధంగా ఒక సర్పంచ్ భర్తపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం తెలుసుకొని గ్రామ సర్పంచులము అందరం కలిసి పార్టీల కతీతంగా ధర్నా కార్యక్రమం చేయడంతో బీర్కూరు గ్రామానికి చెందిన వ్యక్తి పార్టీ మారుస్తున్నానని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నాడు. తక్షణమే అతనిపై చర్యలు తీసుకొని రాబోవు రోజులలో అసత్య ప్రచారాలు చేస్తున్నటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని సర్పంచ్ ధర్మతేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి జనతా పాలసీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన వంక లింగం అనే రైతు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా, సింగిల్ విండో సొసైటీలో సభ్యత్వం ఉన్నందున,జనతా పాలసీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును మృతుడి భార్య రాజవ్వకు సొసైటీ కార్యదర్శి మహేశ్వరి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొసైటీలో రుణాలు తీసుకున్న వారు రెన్యువల్ చేసుకోవాలని, రెన్యువల్ చేసుకున్న వారికి వడ్డీ వాపస్ వస్తుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది భగవంతు రెడ్డి తదితరులు ఉన్నారు

## శివాలయంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని బుధవారం గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పుల్లూరు వారి శివాలయం ప్రాంగణంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం చేపట్టారు. గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆలయ ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రపరిచారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వచ్ఛత చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు. పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో తాగునీరు, పారిశుధ్య సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు

## ప్రభుత్వ మడిగెల్లు స్వాధీనం

**- సర్పంచ్**

**సూర్య రాజంపేట**



రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ మడిగెల్లను కిరాయి చెల్లించకుండా అక్రమంగా వినియోగిస్తున్న వర్తక దుకాణాలను బుధవారం గ్రామపంచాయతీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుబ్బ శ్రీకాంత్ మాట్లాడుతూ, పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది దుకాణాలకు తాళాలు వేసి పంచాయతీ ఆధీనంలోకి తీసుకున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆస్తులను ఎవరైనా అనధికారంగా ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సీఎం కప్ ఫైనల్ విన్నర్ మాన్యశ్రీ

**సూర్య, కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



సీఎం కప్ లో భాగంగా కామారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో కుమారి గందె మాన్యశ్రీ ప్రశాంత్ అద్భుత ప్రతిభని ప్రదర్శించి ప్రథమ విజేతగా నిలిచిందని, కామారెడ్డి జిల్లా సింగిల్స్ అండర్-19 బాలికల విభాగం, మిక్సడ్ డబుల్స్ విజేతగా రాష్ట్ర స్థాయి సీఎం కప్ కి ఎన్నికైందని కామారెడ్డి బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోచ్ సందీప్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీఆర్ స్కూల్ యాజమాన్య, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు జ్యోత్స్న ప్రశాంత్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## విత్తనాల షాపులను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

**సూర్య- భిక్కనూర్**



మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను ఏఓ నాగరాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాల షాప్ లోని స్టాక్ రిజిస్టర్, అమ్మకాల వివరాలు, లైసెన్స్ పత్రాలు, బిల్లుల రికార్డులను పరిశీలించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని దుకాణ యజమానికి సూచించారు. ఎరువులకు సంబంధించిన రసీదు కచ్చితంగా రైతులకు అందించాలని సూచించారు. రైతులు ధృవీకరించిన, సర్టిఫైడ్ విత్తనాలనే కొనుగోలు చేయాలని, బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

# మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్







**-ఎస్పీ రాజేష్ చంద్ర..!**

**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపల్ పోలింగ్ సరళిని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర పరిశీలించారు. ఎల్లారెడ్డి పట్టణంలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఎల్లారెడ్డి జిల్లావ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ సరళిని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ మేరకు ఎల్లారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్



కేంద్రాన్ని వారు పరిశీలించారు.

**ఐదు గంటల్లోపు క్యూలైన్లలో ఉన్నవారికి..**

ఎల్లారెడ్డి, మున్సిపాలిటీల్లో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను, కౌంటింగ్ కేంద్రాలను కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఎస్పీ రాజేష్ చంద్ర , ఆర్డీవో పార్థ సింహారెడ్డి కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిబంధల ప్రకారం ఐదుగంటల్లోపు క్యూలైన్లలో ఉన్నవారికి ఓటింగ్ కు అవకాశం కల్పించాలని సూచించారు. మహిళలు, వృద్ధులు, యువత ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొంటున్నారని వారు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, ర్యాంప్‌లు, వీల్‌చైర్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నారన్నారు. బాన్సువాడలో 19 వార్డులు, ఎల్లారెడ్డి లోని 12 వార్డులోనీ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ సజావుగా ప్రశాంతంగా కొనసాగుతున్నదని తెలిపారు. సమస్యాత్మక కేంద్రాలలో గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు.

**స్ట్రాంగ్ రూాల పరిశీలన**

ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలను కలెక్టర్?, ఎస్పీ రాజేష్ చంద్ర, పరిశీలించారు. రూమ్?లలో వార్డులు, పోలింగ్ బూత్?ల వారీగా నిర్దేశిత క్రమ సంఖ్యలో బ్యాలెట్ బాక్స్?లను అమర్చాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా లెక్కింపు ప్రక్రియను జాగ్రత్త గా వుండాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డీవో పార్థ సింహారెడ్డి, తాసిల్దార్ ప్రేమ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేష్, తో పాటు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు

## పంచాయతీ రికార్డుల తనిఖీ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో ఎంపీఓ మలహరి పంచాయతీ రికార్డులు తనిఖీ చేశారు.బుధవారం ఆయన గ్రామాన్ని సందర్శించి గ్రామ పంచాయతీకి సంబంధించి పలు రిజిస్టర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య పనులు,నర్సరీ నిర్వహణ,సక్రమంగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇంటి నిర్మాణాలు వేగవంతం చేసేల అవగాహన కల్పిం చాలని పేర్కొన్నారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా బుర్ర నారాగౌడ్ నియామకం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా బుర్ర నారాగౌడ్ ను ఎన్ను కోవడం జరిగిందని గౌడ సంఘం పెద్దలు తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆలయ కమిటీని గౌడ కులస్థుల సమక్షంలో ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఉపాధ్యక్షులుగా చత్రపతి లక్ష్మణ్ గౌడ్,నూతన గౌడ సంఘం అధ్యక్షులుగా గోపి గౌడ్, ఉపాధ్యక్షులుగా సంగన్న గారి ఈశ్వర్ గౌడ్ ను,గౌడ సంఘ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు,ఏద్దులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం

**సూర్య, రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలో మహాశివరాత్రి పండుగను పురస్కరి ంచుకుని బుధవారం గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పుల్లూరు వారి శివాలయం ప్రాంగణంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం చేపట్టారు. గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆలయ ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రపరిచారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వచ్ఛత చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు. పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో తాగునీరు, పారిశుధ్య సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు

## ప్రభుత్వ మడిగెళ్లు స్వాధీనం

**- సర్పంచ్**

**సూర్య, రాజంపేట**

రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ మడిగెళ్లను కిరాయి చెల్లించకుండా అక్రమంగా వినియోగిస్తున్న వర్తక దుకాణాలను బుధవారం గ్రామపంచాయతీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుబ్బ శ్రీకాంత్ మాట్లాడుతూ, పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది దుకాణాలకు తాళాలు వేసి పంచాయతీ ఆధీనంలోకి తీసుకున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆస్తులను ఎవరైనా అనధికారంగా ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సీఎం కప్ ఫైనల్ విన్నర్ మాన్యశ్రీ

**సూర్య, కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

సీఎం కప్ లో భాగంగా కామారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో కుమారి గందే మాన్యశ్రీ ప్రశాంత్ అద్భుత ప్రతిభని ప్రదర్శించి ప్రథమ విజేతగా నిలిచిందని, కామారెడ్డి జిల్లా సింగిల్స్ అండర్-19 బాలికల విభాగం, మిక్సడ్ డబుల్స్ విజేతగా రాష్ట్ర స్థాయి సీఎం కప్ కి ఎన్నికైందని కామారెడ్డి బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోచ్ సందీప్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీఆర్ స్కూల్ యాజమాన్య, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు జ్యోత్స్న ప్రశాంత్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## విత్తనాల షాపులను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

**సూర్య- భిక్కనూర్**

మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను ఏఓ నాగరా జు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనా ల షాప్ లోని స్టాక్ రిజిస్టర్, అమ్మకాల వివరాలు, లైసెన్స్ పత్రాలు, బిల్లుల రికార్డులను పరిశీలించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాల యంలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ తన ఓటు హక్కును వినియోగించు కున్నారు.కామారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన అయన బుధవారం మున్సిపల్ ఎన్నికల్లో దేవునిపల్లి మండల పరిషత్ కార్యాలంలో ఏర్పాటు చేసిన భూత్,34 వార్డులో ఓటు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు మన హక్కుని ప్రతి ఓటరు ఎలాంటి ప్రలోబాలకు గురికాకుండ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు.

## పాపకు అండగా నిలిచిన గ్రామస్థులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు గ్రామానికి చెందిన చిన్నారి రుచితకు ఆరోగ్య అవసరాలకు లక్ష రూపాయలు ఇచ్చి గ్రామస్తులు అండగా నిలిచారు.గ్రామానికి చెందిన బొండెల శేఖర్,సౌందర్యల కూతురు 2 సంవత్సరాలలోపు చిన్నారికి ఊపిరితిత్తులు బ్లాక్ అవడంతో మంగళవా రం కొంపల్లి లో గల సాయి సిద్ధార్థ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. పాపకు ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారని అందుకు మూడు లక్షల రూపాయలు అవసరం ఉంటుందని చెప్పడంతో వారిది నిరుపేద కుటుంబం కావడంతో విషయాన్ని గ్రామ సర్పంచ్ ప్రత్యూష సాయిరాం గోకుల్ కు ఫోన్ చేయగా స్పందించిన సర్పంచ్, గ్రామస్తులు కలిసి ఆ కుటుంబానికి లక్ష రూపాయలు అందజేసి అండగా నిలిచారు.మంగళవారం రాత్రి పాపకు ఆపరేషన్ చేయడంతో ఆపరేషన్ విజయవంతమై పాపకు ఎలాంటి అపాయం లేదని డాక్టర్లు చెప్పారు.పాపకు అండగా నిలిచిన గ్రామస్తులకు చిన్నారి రుచిత తల్లి,దండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## గుంతలో పడి ఇద్దరికీ తీవ్ర గాయాలు

**సూర్య, వేల్పూర్**

ఆర్మూర్ నుండి వేల్పూర్ వెళ్లే మార్గంలో అమీనాపూర్ సాయి బాబా గుడి వద్ద భారీ గుంత ఏర్పడింది.



అయితే దీనిని అధికారులు పట్టించుకోకపోవడ ంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ గాయాల పాలవుతున్నారు. ఇది ఇలా ఉండగా వేల్పూర్ గ్రామానికి చెందిన దంపతులు ఆర్మూర్ నుండి వేల్పూర్ కు వెళుతున్న క్రమంలో గుంతలో పడి ఇద్దరు దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. గతంలో రోడ్డు దుస్థితిపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ప్రజా సమస్యలు గాలికి వదిలేస్తున్నారని ప్రజలు దుయ్యబట్టారు.

## రాస్తారోకు చేసిన బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు

**సూర్య, నాగిరెడ్డిపేట్,**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా బోధన్ - హైదరాబాద్ ప్రధాన రహదారిపై బుధవారం ధర్నా చేపట్టిన బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా పోలీస్ స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ధర్నా చేపట్టిన 16 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి జనతా పాలసీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**సూర్య- భిక్కనూర్**

మండలంలోని బస్వాపూర్ గ్రామా నికి చెందిన వంక లింగం అనే రైతు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా, సింగిల్ విండో సొసైటీలో సభ్యత్వం ఉన్నందు న,జనతా పాలసీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును మృతుడి భార్య రాజవ్వకు సొసైటీ కార్యదర్శి మహే శ్వరి బుధవారం అందజేశారు.